డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# అనుభవ ప్రశ్నాజ్యోతిషము




ఆంగ్ల మూలం
గాయత్రీదేవి వాసుదేవ్

తెలుగుసేత
పాలపర్తి శ్రీకాంత్



మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

## విషయసూచిక


| | |
|---|---|
| జ్యోతిశ్శాస్త్ర శాఖలు | 11 |
| రాశి శీలములు | 12 |
| భావకారకత్వములు | 18 |
| గ్రహ శీలములు | 30 |
| రాశులందు గ్రహాలు | 37 |
| దృష్టులు | 48 |
| తాచక దృష్టులు, యోగముల సమన్వయం | 56 |
| ప్రశ్న విషయాలు, విశేషాలు | 59 |
| ప్రశ్న ఎలా వేయాలి? | 61 |
| శుభులు, పాపులు, బలాబలాలు | 63 |
| దృష్టి వివేచనం | 66 |
| చంద్ర, ఏకాదశముల ప్రాధాన్యం | 70 |
| కొన్ని మినహాయింపులు | 76 |
| కాలనిర్ణయం | 80 |
| భావాలు, గ్రహాల అస్తమయం, వక్రం, రాహుకేతువులు | 84 |
| కొన్ని అనుభవాలు | 87 |


–xxxx–

# జ్యోతిశ్శాస్త్ర శాఖలు

జ్యోతిషము 3 భాగాలు. 1) ఫలజ్యోతిషము 2) సంహిత జ్యోతిషము 3) ముహూర్త జ్యోతిషము.

ఫల జ్యోతిషము భవిష్యత్తులో జరుగు శుభాశుభములను వివరిస్తుంది. ఫలజ్యోతిషము జాతక భాగం, ప్రశ్న భాగమని రెండు విధములు. జాతక భాగం, ప్రశ్న భాగమని రెండు విధములు. జాతక భాగం జన్మకాలీన గ్రహ, భావ బలములు ఆదారంగా, ప్రశ్నభాగం ప్రశ్న కాలచక్రముననుసరించి ఫలితాలను చెబుతాయి. చక్రంలోని అన్ని విషయాలను జాగ్రత్తగా పరిశీలించినట్లైతే, జాతక భాగం, ప్రశ్న రెండూ సరైన ఫలితాలనే ఇస్తాయి.

ప్రస్తుత గ్రంథ విషయం ప్రశ్న జ్యోతిషము. సంహిత భాగం ద్వారా దేశాల శుభాశుభాలను, భూమండలం పై సంభవించు సమిష్టి శుభాశుభాలను తెలుసుకోవచ్చు.

ముహూర్త జ్యోతిషం ఫలజ్యోతిషమునకు వ్యత్యయం. ఇందులో ఒక కాలాన్ని ఎన్నుకుని, అందుకు చక్రాన్ని ఏర్పరచి ఆ కాలంలో చేసే పని మంచిగా జరిగేలా చూచుకుంటాము.

జన్మకాలం తెలియనప్పుడు ఒకవేళ తెలిసినా సరియైనది కానప్పుడు జన్మచక్రం నుండి సరైన ఫలితాలను తెలుసుకోవటం చాలా కష్టం. ఈ సమయంలో ప్రశ్నచక్రం మంచి ఫలితాలను ఇస్తుందని గొప్పపేరు. కాని జాతక చక్రం ద్వారా జాతకుని మొత్తం జీవితాన్ని గూర్చి చెప్పవచ్చు. ప్రశ్న చక్రం ద్వారా పృచ్ఛకుడు అడిగిన ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పగలం.

జాతకభాగం, ప్రశ్నభాగం రెండూ రాశులు, రాశిశీలాలు, భావాలు మరియు భావాధిపతుల విషయంలో ఒకటే దృష్టుల విచారణ, ఫలనిర్ణయం విషయంలో మాత్రమే రెంటి మధ్య తేడా ఉంది.

## రాశి శీలములు

జ్యోతిశ్శాస్త్ర విద్యార్థి రాశులు, వాటి ఆధిపత్యములు, గ్రహాలు, గ్రహశీలములు, భావాలు మరియు అవి సూచించు విషయాలపై చక్కని పరిజ్ఞానం కల్గియుండాలి.

జ్యోతిశ్చక్రమునందు 12 రాశులు ఉన్నాయి. అవి

| | | |
|---|---|---|
| 1) మేషము ♈ | 2) వృషభము ♉ | 3) మిథునము ♊ |
| 4) కర్కాటకము ♋ | 5) సింహము ♌ | 6) కన్య ♍ |
| 7) తుల ♎ | 8) వృశ్చికం ♏ | 9) ధనస్సు ♐ |
| 10) మకరం ♑ | 11) కుంభము ♒ | 12) మీనము ♓ |

| | | | |
|---|---|---|---|
| ♓ | ♈ | ♉ | ♊ |
| ♒ | | | ♋ |
| ♑ | | | ♌ |
| ♐ | ♏ | ♎ | ♍ |

**మేషము :** మేషం అగ్నితత్వం, నిర్జల చరరాశి. శిరస్సు, అడవి, పశువులను మేపు ప్రదేశాలు, కొండ ప్రాంతాలు, లోకప్పు, గుర్రపు శాల, తూర్పు, ఇటుక బట్టీలు, కమ్మరి మొదలైన విషయాలు దీని ఆధీనంలోనివి. ఇందు జన్మించిన వారు మరీ ఒత్తులేని జుట్టు, విశాలమైన నుదురు, దట్టమైన కనుబొమ్మలు, కల్గి ఎత్తుగాను, సన్న

గాను ఎండినట్లుగా కన్పిస్తారు. వీరి చర్మం పలుచగా ఉండి ఎర్రని మచ్చలను కల్గియుంటుంది. వీరిలో నాయకత్వ లక్షణాలు, అధికారం చెలాయించే గుణం ఉంటాయి. వీరిలో తీవ్రత, ఆవేశం అనాలోచన లోపాలు ఎక్కువ, సంయమనం తక్కువ.

**వృషభం :** ఇది భూతత్వం, స్థిరరాశి, ముఖం, పొలాలు, పచ్చిక బయళ్ళు, మైదానాలు, గోశాల, పల్లపుగదులు, మేడక్రింది భాగం, పూల పొదలు, భోగమందిరం, భోజనశాల, ఈ రాశికి చెందినది. ఈ రాశి వారు అందంగాను పెద్ద చెక్కిళ్ళు, కొద్దిగా చప్పిడి ముక్కు, ఎత్తుకు తగ్గ లావు, లావైన మెడ, నల్లని ఒత్తైన జుట్టు, చక్కని పలువరుస, పెద్ద కళ్ళు కల్గియుంటారు. వీరు నెమ్మదైన నడవడికల్గి, సుఖాసక్తితో ఉంటారు. వీరికి హఠాత్తుగా కోపం వస్తుంది. అంత తొందరగా శాంతించరు. వీరు ఇష్టపడితే నమ్మకస్తులుగాను, వినయ విధేయతలు కల్గియుంటారు.

**మిధునము :** మిధునం వాయుతత్వం, ద్విస్వభావరాశి, కంఠం, ఛాతి, శయన మందిరాలు, గోడలు, గచ్చు, పెద్ద పెట్టెలు, కాండము, విద్యాలయములు, చదువుకొనే గదులు, విద్యుత్ ఎలక్ట్రానిక్ పరికరములు, సమాచార విభాగానికి సంబంధించిన వైర్లు, టెలిఫోన్లు, రేడియో, టీ.వీ.లు, వార్తాపత్రికలు మొదలైనవి ఈ రాశి ఆధీనము లోనివి. ఇందు జన్మించినవారు పొడవుగా, చక్కని శరీర సౌష్ఠవం, నిండైన ముఖం, బుగ్గలు కల్గియుంటారు. చక్కని చర్మ సౌందర్యం, నిగారింపు గల జుట్టు, విశాలమైన ఛాతి కూడ కల్గియుంటారు. వీరిలో హాస్య ప్రియత్వం, ఉత్సుకత, జ్ఞానాసక్తి, చమత్కారం, పరిశీలన మనస్సు తొందరగా మార్చుకునే లక్షణాలు ఉంటాయి.

**కర్కాటకం :** ఇది జల, చర రాశి హృదయం, చన్ను, నీరు నిండిన పొలాలు, చిన్నయేర్లు, జలపాతాలు, నదులు, కాలువలు, ప్రాంతీయ రవాణా, నూతులు, నీళ్ళ తొట్టె, కందకాలు, అగడ్తలు,

వంటగది, ఇళ్ళు, బేకరీలు, కుళాయిలు, ఆహార పదార్థాలు నిలువ ఉంచు ప్రదేశాలు, చిరుతిళ్ళు అమ్మే దుకాణాలు మొదలగునవి ఈ రాశి అధికారంలోనివి. చిన్నదైన ఆకృతి, నిండైన ఆకర్షణీయమైన ముఖ కవళికలు, కళ్ళు మృదువైన గిరజాల జుట్టు, అవయవపుష్టి, అనురాగం, క్షమాగుణం, సున్నితమైన మనస్సు, ఇతరుల తప్పులను మరుచుట అనే స్వరూప స్వభావాలను ఈ రాశివారు కల్గియుంటారు. అన్ని సంబంధాల లోను తల్లి వలే వ్యవహరిస్తారు.

**సింహం :** ఈ రాశి అగ్నితత్వం, స్థిరరాశి ఇది పొత్తికడుపు, జీర్ణవయవములు, బొడ్డు, పర్వతాలు, అరణ్యాలు, గుహలు, రాతి ప్రదేశాలు, ఎడార్లు, రాజమందిరాలు, ఉద్యాన వనాలు, కోటలు, అగ్ని ఉండే ప్రదేశాలు, పొగగొట్టం, కాగులు, వేడిని పుట్టించే పరికరకాలు, ఇనుము, ఉక్కు కర్మాగారములు మొదలైన వాటిపై అధికారం కల్గి యుంటుంది. ఇందు జన్మించినవారు సన్నగాను, వేడితత్వం గల్గియుంటారు. శరీరం కంటే తల పెద్దదిగా ఉంటుంది. కాళ్ళు, దవడలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. అవయవాలు అంత ఆకర్షణీయంగా లేనప్పటికీ, శరీరంలో రాజఠీవి ఉట్టిపడుతూ ఉం టుంది. వారియందు వారికి విశ్వాసం ఎక్కువ. కొద్దిపాటి అలక్ష్యము కూడ భరించలేరు. ఇతరులపై అధికారం చేయటానికి, ఆజ్ఞలు ఇవ్వటానికి పుట్టామని భావిస్తారు. కాళ్ళు సన్నగా ఉండి నడుం భాగం పెద్దగా ఉంటుంది.

**కన్య :** భూతత్వం, ద్విస్వభావం : తుంటి, జీర్ణకోశం, కాలేయం, నీరు నిండిన పొలాలు, కాలువలు, పచ్చని ఉద్యానాలు, పళ్ళతోటలు, జొన్నచేలు, సమృద్ధి, గ్రంథాలయాలు, పుస్తకాల దుకాణాలు, పాలఉత్పత్తులు అమ్మే ప్రదేశాలు. తేనె, పంటపొలాలు, వాటిని ఆనుకొని ఉండు ఇళ్ళు. కుటీర ఉత్పత్తులు మొదలగునవి ఈ రాశి ఆధీనములోనివి. ఈ రాశి వారు మిగిలిన అన్ని రాశుల వారికంటే

అందంగా కన్పిస్తారు. లేడి కన్నుల వంటి కళ్ళు, విల్లులా వంగిన కనుబొమ్మలు, చిన్ని నోరు, తెల్లని వరుసైన పలువరుస, కొనతేరిన గడ్డం, లావయ్యే శరీరం కల్గియుంటారు. వీరు ఇతరులతో త్వరగా కల్సిపోతారు. తెలివైనవారు, చురుకైనవారు, మంచి వక్తలు, తొంద రగా ధైర్యం కోల్పోతారు. శ్రద్ధగా కష్టపడతారు. శరీర బలం తక్కువ పొదుపైన అలవాట్లు కల్గి రోత పుట్టించే సన్నివేశాల నుండి విచక్షణ, చతురతతో తప్పించుకునే నేర్పు కల్గియుంటారు.

**తుల :** చరం, వాయుతత్వం : పొత్తి కడుపుకు, తొడలకు మధ్య ప్రదేశం వ్యాపారి, విఫణి, క్రయవిక్రయాలు జరిగే ప్రదేశం, బ్యాంకులు, వినోదం కల్గించు ప్రదేశాలు. బహిరంగంగా జరిగే వేడుకలు, ఉత్సవాలు, అలంకారగృహాలు, స్నానాల గదులు, మరుగు గది, నీటితొట్టెలు, అంతస్తులతో కూడిన కట్టడాలు, మొదలైనవి ఈ రాశివి. ఈరాశిలో జన్మించినవారు తేజోవంతమైన రూపాన్ని కల్గి యుంటారు. స్థిరమైన బుద్ధి, చిన్నవిషయాలకే హైరానాపడే స్వభావం కల్గియుంటారు. వీరు వక్తలుకాని కొన్నిసార్లు మూర్ఖంగా, అనాలోచి తంగా, కఠినంగా మాట్లాడతారు. వీరి శరీరం సొగసుగా, సన్నగా ఉంటుంది. చర్మంపై మొటిమలుగాని, పుట్టుమచ్చలుగాని ఉంటాయి.

**వృశ్చికం :** స్థిరం, జలరాశి : రహస్యావయవములు, రంధ్రము, లోతైన గుహలు, బీటలు, పగుళ్ళు, గనులు, నేలమాళిగలు, గారేజీలు, కార్ పార్కింగులు, అడుగుభాగం, మురికి కాలువలు, చిత్తడి నేలలు, పాడు పడినది, చెత్తకుప్పలు, మురికి నీళ్ళు, బీడు భూములు, బీరువాలో క్రింది అరలు, మొదలగునవి ఈ రాశి ఆధీనంలోని విషయాలు. ఈ రాశివారు చిన్నదైన, చక్కని సౌష్టవం కల్గిన శరీరం, దట్టమైన ఉంగరాల జుట్టు, ఇతరులను ఆకర్షించే కళ్ళు, వంగిన కాళ్ళు, కల్గియుంటారు. తొందరగా నొచ్చుకుంటారు. చెడు భావాలకు దగ్గరౌతారు. స్నేహితునికి ప్రాణమిస్తారు. శత్రువు ప్రాణం తీస్తారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Anubhava+Prasnajyotishamu**

* * *